01ATP18F_01ATP18F.qxd 18-02-2025 PM 11:35 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 19 ఫిబ్రవరి 2025 పేజీలు : 04

విద్యార్థుల కడుపు కొట్టి పై స్థాయిలకు నజరాన

- బిసి హాస్టళ్ళలో కొనసాగుతున్న మెనూ కోత
-నిర్లక్ష్య ధోరణితో అధికారులు

లేపాక్షి బిసి సంక్షేమ హాస్టల్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులు దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:

నిరుపేద విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన బిసి సంక్షేమ హాస్టళ్ళలో పలు చోట్ల విద్యార్థుల సంఖ్యను అధికంగా చూపించుకుంటూ దండుకోవడమేకాకుండా విద్యార్థుల కడుపుకొట్టి పైస్థాయి అధికారులకు నజరానాలు అందించుకుంటున్న వైనం కొనసాగుతూనే ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలోని అధిక సంఖ్యలో హాస్టళ్ళు రోజువారి మెనుకు తిలోదకాలు ఇస్తూ నిబంధనలు తమకు వర్తించ వన్నట్లుగా వ్యవహరిస్తూ మెనూలో భారీ కొత విధిస్తున్నారు. హాస్టల్ వార్డెన్లు ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురి చేస్తోంది. సాక్షాత్తు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి దుస్థితి నెలకొందంటే బిసి వెల్ఫేర్ అధికారుల యొక్క నిర్లక్ష్య ధోరణి ఏమిటో అర్థమౌతుంది. మంగళవారం జిల్లాలోని లేపాక్షి బిసి వేల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని ప్రభాతవార్త ప్రతినిధి రాత్రి 07:30 గంటల సందర్శించగా అక్కడ చోటు చేసుకుంటున్న పలు అక్రమాల అంశాలు వెలుగుచూశాయి. ఈ హాస్టల్ నందు 89 మంది విద్యార్థులు ఉన్నట్లు రికార్డులలో ఉండగా, 50 మంది విద్యార్థులు మాత్రమే హాజరై ఉన్నారు. ఇక్కడ హాస్టల్ వార్డెన్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తుండంతో ఆయన లేకపోగా, వంట మనిషి రవి, వర్కర్ రవికుమార్‌లు మాత్రమే ఉన్నారు. అక్కడ పనిచేసే వర్కర్ గంగులప్ప సైతం భార్యకు ఆరోగ్యం బాగాలేదంటూ అప్పుడప్పుడే ఇంటికి వెళ్ళినట్లు అక్కడ పనిచేస్తున్న వర్కర్లు చెబుతున్నారు. మంగళవారం రోజున మెనూ ప్రకారం అన్నం,చికెన్ కర్రీ, గుడ్డు, గొంగూర, అరటి పండు ఇవ్వాల్సి ఉండగా, పలుచటి నీళ్ళ చారు కలిగిన చికెన్ కూరతో అన్నం వడ్డించి మమ అనిపించారు. విద్యార్థులకు ఆ రోజు మెనూ ప్రకారం గుడ్డు, గొంగూర చట్నీ, అరటి పండు అందించలేదు. అక్కడ కోడి గుడ్లు స్టాక్ ఉన్నప్పటికీ వాటిని అందించకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. కాగా, మెనూ ప్రకారం ఒక్కొక్క విద్యార్థికి 100 గ్రాముల చికెన్ కూర ఇవ్వాల్సి ఉండగా, అందులో సైతం 50 మంది విద్యార్థులకుగాను కేవలం 4 కిలోల చికెన్ మాత్రమే వండినట్లు వంటమనిషి తెలిపారు. కాగా భోజనం రుచిపచి లేకపోవడంతో పలువురు విద్యార్థులు అన్నం క్రింద పడవేయడం చూస్తూ నిర్వహణ ఎలా ఉందో అర్థమౌతుంది. కాగా వార్డెన్ అన్ని రిజిస్టర్లు అక్కడ ఉంచి విద్యార్థుల హాజరు పట్టిక మాత్రమే దాచి పెట్టడం వెనుక ఆంతర్యమేమిటో వారికే ఎరుక. ఇక్కడ పని చేస్తున్న వార్డెన్ ఓబుళ రెడ్డి హిందూపురం జూనియర్ కళాశాల బిసి హాస్టల్‌లో పని చేస్తుండగా ఇక్కడ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. దీనిపై వార్డెన్ ఓబుళ రెడ్డిని వివరణ కోరగా, అరటి పండ్ల బండి రాకపోవడంతో ఇవ్వలేదని, గోంగూరచట్నీ సైతం ఇవ్వలేకపోయామని,ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్త పడతామని తెలియజేశారు. కొంత మంది పిల్లలు మట్టిలోనే కూర్చొని భోజనం చేయడం కనిపించింది. అంతకుమునుపు చిలమత్తూరు బిసి హాస్టల్‌ను సందర్శించిన సందర్భంలో ఆ హాస్టల్ నందు అధికారుల లెక్కల ప్రకారం 53 మంది విద్యార్థులు ఉండగా, 40 మంది విద్యార్థులు మాత్రమే హాజరై ఉన్నారు. అక్కడ భోజనం బాగానే ఉన్నప్పటికీ, విద్యార్థులకు గుడ్లను విస్మరించడం కనిపించింది. జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ హాస్టళ్ళలో ఎక్కువ శాతం ఇదే తీరులో వ్యవహరిస్తూ ధనార్జనే ధ్యేయంగా పలువురు హాస్టల్ వార్డెన్‌లు అటెండెన్స్ రిజిస్టర్‌ను వారి ఆధినంలో ఉంచుకొని వారి ఇష్టానుసారం విద్యార్థుల హాజరు చూపించుకుంటూ అధిక మొత్తంలో బిల్లులు చేసుకొని అక్రమార్జన సాగిస్తున్నారన్న

మిగతా 3లో...

ధర్మవరంలో నివురు కప్పిన నిప్పులా విభేదాలు

- టిడిపి, బిజెపి క్యాడర్ మధ్య అగాధం - మంత్రి మంచోడే గాని ఓ పిఎ చెప్పిందే వేదం
- ముదిగుబ్బ మండలంలో బిజెపి, టీడీపీ మధ్య పెరిగిన గొడవలు
- ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు నియామకాలు ఎక్కడికక్కడే

అనంతపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ తరపున టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వంలో ఏకైక మంత్రిగా ఉన్న సత్య కుమార్ యాదవ్ తాను ప్రాతి నిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి, బిజెపి వర్గీల మధ్య నిరుగప్పిన నిప్పులా పరిస్థితులున్నాయి. ముఖ్య నేతలు వేదికలపై నవ్వుతూ మాట్లాడుకుంటున్నప్పటికీ అంతర్గతంగా నియోజకవర్గంలో పట్టు కోసం ఎవరి ప్రయత్నాలు వాళ్ళు చేస్తున్నారని అభిప్రాయం ఉంది. కొందరు స్థానిక బిజెపి నాయకుల చర్యల వల్ల తమ పనులు జరగడం లేదని తెలుగు తమ్ముళ్లు అసంతృప్తితో ఉన్నారు.. మంత్రి సత్య కుమార్ యాదవ్ బాగా రిసీవ్ చేసుకుంటాడని, సామాన్యులను కూడా చక్కగా మాట్లాడిస్తాడని అభిప్రాయం ఉంది. అయితే కీలక మంత్రిగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పర్యటించేందుకు, రాజధానిలో ఉండేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తు న్నారని, స్థానికంగా తక్కువ సమయం కేటాయిస్తున్నందున స్థానికులు తమ బాధలు చెప్పుకునేం దుకు సరిగా అవకాశం ఉండడం లేదని అభిప్రాయం ఉంది. మంత్రి స్థానికంగా ఎక్కువగా లేకపోవడం వల్ల ఆయా మండలాల్లో కొందరు నాయకులు పైన, ధర్మవరంలో కొందరు పర్సనల్ అసిస్టెంట్‌ల పైన ఆధారపడుతున్నారని, ఈ పరిస్థితుల్లో ధర్మవరంలో ఉంటున్న ఒక పిఏ తనదైన చక్రం తిప్పుతు న్నాడని , ఆ పిఏ చెబితేనే అధికారులు పనులు చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన తమ పనులు జరగడంలేదని తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలియ వచ్చింది.. ధర్మవరంలో బిజెపిని బలోపేతం చేసేందుకు వైసిపి క్యాడర్ను కూడా లాక్కునేందుకు ఆ పిఏ ప్రయత్నం చేస్తున్నాడని అది టిడిపి వారికి నచ్చడం లేదని వాదించే మంత్రి వర్గీయులు కూడా ఉన్నారు. ధర్మవరం పట్టణంలో మాత్రం ఒక మంత్రి పిఏ తీరు పై స్థానిక టిడిపి నేతలు గుర్రుగా ఉన్నారు. ఇదే సమయంలో ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం మున్సిపాలిటీ, ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలు ఉన్నాయి. మిగతా మండలాల్లో టిడిపి, బిజెపి వర్గీల మధ్య అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి.. అయితే ముదిగుబ్బ మండలంలో పట్టు కోసం టిడిపి, బిజెపి వర్గీయులు గట్టిగా ప్రయత్నించడంతో అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించిపోయాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుంది ఇప్పటివరకు ఆ మండలంలో ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు నియామకం అస్తవస్యంగా ఉంది.. ఉపాధి హామీ పథకం కింద పనులు జరగడం లేదు అన్న విమర్శలు ఉన్నాయి. ముదిగుబ్బ మండలంలో 32 ఫీల్డ్ అసిస్టెంట్లు పోస్టులు ఉన్నాయి.. అందులో 9 బిజెపి వర్గీయులకు ఇవ్వాలని అడుగుతున్నట్లు తెలిసింది.. దీనికి టిడిపి మద్దతుదారులు ఒప్పుకోవడం లేదు.. మండలంలో 54 చౌక ధాన్యపు డిపోలు ఉన్నాయి.. వీటి కోసం కూడా గొడవలు ఉన్నాయి.. చౌక ధాన్యపు డిపో నడపడం కూడా ఇక్కడ కష్టంగా ఉంది.. టిడిపి, బిజెపి వర్గీల మధ్య ఉన్న ఆధిపత్య పోరు తో మండల అధికారులు ఇక్కట్ల గురవుతున్నారు.. ఎన్నికలకు ముందు వైసీపీలో ఉన్న ముదిగుబ్బ మండల అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ బిజెపి అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్ ఖరారు అయిన తర్వాత బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.. సహజంగానే మండల అధ్యక్షుడిగా ఉన్న తన పరిచయాలు, మంత్రి అండదండలతో తనవారికి ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు ఇప్పించాలని ఆదినారాయణ యాదవ్ తదితరులు పట్టుబడు తున్నంతో ఆ మండలంలో తెలుగు తమ్ముళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు.. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న రెండు వర్గాల్లో ఒక వర్గం వారిని, వైసీపీలో అసంతృప్తి వర్గీయులను తన వైపు తిప్పుకునేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ మద్దతుదారులు ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆరోపణ లేకపోలేదు.. ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా పరిటాల శ్రీరామ్ ఉన్నారు. పలు సందర్భాల్లో తమ ఇబ్బందులను పరిటాల శ్రీరామ్ దృష్టి తీసుకెళ్లినా స్పందించడం లేదని, కూటమి నాయకులు మధ్య గొడవలు వస్తే పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయితాడని అభిప్రాయంతో శ్రీరామ్ ఉన్నట్లు తెలియ వచ్చింది... ఏదేమైనా ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి, బిజెపి మద్దతుదారుల మధ్య అసంతృత్తులు నిప్పులా ఉన్నాయి..

జగన్...అసెంబ్లీకు రా.. చర్చిద్దాం..!

- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు - దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన ప్రభుత్వం మీ వైసిపి ప్రభుత్వం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త,

జగన్మోహన్ రెడ్డి నీవు నిజంగా ప్రజాప్రతినిధివైతే నీకు నిజంగా పార్టీ నాయకులు, కార్యకర్తల పైన చిత్తశుద్ధి ఉంటే కక్ష సాధింపు అని నీవు అంటున్నావు కదా దానిపైన అసెంబ్లీకు రండి 24న చర్చిద్దాం అని టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సవాల్ విసిరారు,మంగళవారం పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: వంశి యొక్క అవినీతి దుర్మార్గపు చర్యలని అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేసి మేము నిరూపిస్తామని జగన్ నీకు దమ్ముంటే అసెంబ్లీకు రండి మాట్లాడదామని ఆయన మండిపడ్డారు, గత ప్రభుత్వంలో జగన్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టాను సారంగా శాంతిభద్రతలను బ్రస్టు పట్టించి నోటికి అదుపు లేకుండా జాగిలాలను కొంతమందిని ఇతర సామాజిక వర్గాల నేతలపై వదిలి బూతులు తిట్టించి కించపరిచే విధంగా మాట్లాడి రాజకీయాల్లో నీచ సంస్క్ృతి తెచ్చింది జగన్మోహన్ రెడ్డినే అన్నారు . జగన్మోహన్ రెడ్డి ఈరోజు చిలక పలుకులు పలుకుతున్నావా చంద్రబాబు నాయుడు గన్నవరానికి పట్టాభిని పంపించారని చెబుతున్నావు నిజంగా ఆ రకంగా పంపాల్సి వస్తే పట్టాభిని కాదు మా అధినేత నాలాంటి వాళ్లను పంపే వాళ్ళని ఎమ్మెల్యే రాజు . తెలిపారు. టిడిపి ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి .నాని. వంశి లు లాంటి పైన కక్ష సాధింపు చేపడుతుందని మాట్లాడుతున్నావు. జగన్ నీకు అసలు బుద్ధి ఉందా దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని ఇంట్లోకి పిలిచి భోజనం పెట్టినోడు దళితులను కిడ్నాప్ చేసి హత్య చేసిన వ్యక్తిని కాపాడుకోవాలని చూసిన వ్యక్తి నీవు ఈరోజు జైలుకు వెళ్లి వంశీని పరామర్శించడంలో నీ చరిత్ర తెలుస్తుందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం గెలవడానికి కష్టపడిన మీ సొంత చెల్లెలను నడిరోడ్డు పైన వదిలేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి నీది కాదా అన్నారు. నీ కన్న తల్లిని ఇతర రాష్ట్రాలకు తరిమేసిన నీ నుంచి సంస్కారం ఆశించడం ఈ రాష్ట్ర ప్రజల మూర్ఖత్వం అవుతుందన్నారు . జగన్ నీవు ఈరోజు నీతులు మాట్లాడుతూ ఖి గౌతమ బుద్ధుడిలా సూక్తులు మాట్లాడేది గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డుగోలుగా అవినీతి చేసినటువంటి అవినీతి చక్రవర్తివి నీ పాలనలో సామంత రాజులుగా ప్రజలని , సహజ వనరులని ఖిఇసుకని ,మట్టిని ,మద్యాన్ని దుర్మార్గంగా అక్రమంగా అక్రమ సంపాదించినటువంటి మిమ్మల్ని రాష్ట్ర కూటమి ప్రభుత్వం వదిలివేయాలని అని జగన్మోహన్ రెడ్డి పై మండిపడ్డారు. జగన్ గత ప్రభుత్వంలో ఒకపక్క ప్రజలను,ప్రతిపక్ష పార్టీ నేతలను, మీడియా ప్రతినిధులను హింసించి మీరు ప్రజాస్వామ్యం, శాంతిభద్రతలను ,కక్ష సాధింపు గురించి మీరు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో దుర్మార్గమైన పరిపాలనను చేసింది ఒక్కసారి ఆలోచించుకోమన్నారు, లోకేష్ బాబు పాదయాత్ర చేస్తున్నారని తెలిసి రెండు నెలల ముందు జీవో నెంబర్ ఒకటిని తెచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఆ జీవో నెంబర్ ఒకటిని అడ్డుపెట్టుకొని పోలీసులను అడ్డుపెట్టుకొని మమ్మల్ని హింసించి మాపైన, కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించింది నీవు కాదా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు . దళిత ఐపీఎస్ ఆఫీసర్లు సునీల్ కుమార్ ,సంజయ్ కుమార్ , విజయ్ భార్గవ్ లు కావచ్చు ఇలాంటి దళిత ఆఫీసర్లు అందరూ జగన్మోహన్ రెడ్డిని నమ్మి జైలుకు పోయే పరిస్థితి వచ్చిందన్నారు . దళిత సామాజిక వర్గ ఆఫీసర్లు ఒక్కసారి ఆలోచించాలని తెలిపారు. కులం కార్డులు పట్టుకొని వస్తే సహించేది లేదన్నారు. ఓ దళిత ఆఫీసర్ హోంమంత్రి అనిత ను ఖినన్ను కూడా ఇబ్బంది పెట్టినప్పుడు కులం కార్డు గుర్తుకు రాలేదా అని వారికి ఎమ్మెల్యే రాజు ప్రశ్నించారు, ఈరోజు కొంతమంది దళిత ఆఫీసర్లు అని కులం కార్డులను తీసుకువస్తున్నటువంటి మేధావులారా ఒక్కసారి ఆలోచించుకోండి దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తే అప్పట్లో దళిత ఐపీఎస్ అధికారులు ఎక్కడికి వెళ్లారని వారిపై మండిపడ్డారు . జగన్మోహన్‌రెడ్డి

మిగతా 3లో...

రాజకీయ ప్రలోభాలకు తావివ్వకుండా పారదర్శకంగా సర్వే చేపట్టండి

- స్మార్ట్‌సిటీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి 'అనంత'కు అవకాశంలేదు - 'నక్ష' కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నక్షా ప్రోగ్రాంను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి , సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ, హాజరైన అహుడా చైర్మన్ టిసి వరుణ్, మేయర్ వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య తదితరులు

రాజకీయ ప్రలోభాలకు తావివ్వకకుండా పారదర్శంగా డిజిటల్ సర్వే చేపట్టాలని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గుత్తిరోడ్డులో వున్న పసుపుల కన్వెన్షన్ హాలులో నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి అధ్యక్షతన నేషనల్ లాంచ్ ఆఫ్ సిటీ సర్వే ప్రోగ్రాం (నక్ష)కు ఎంపి ముఖ్యఅతిథిగా హాజరై జ్వోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం నగరానికి స్మార్ట్‌సిటీ, అండర్ డ్రైనేజ్ సిస్టమ్ అమలు చేయడానికి అవకాశంలేదన్నారు. ఇందుకు ప్రధానంగా నగర విస్తీర్ణం 17 కి.మీ.లోపు వున్నందున కేంద్రం అనుమతి నిరాకరించిందని, భవిష్యత్‌లో శివారు ప్రాంత కాలనీలు కలుపుకుంటే తప్పా ఏదేని అవకాశం వుంటుందన్నారు. దేశవ్యాప్తంగా నక్ష ప్రోగ్రాంను మొదటి దశంలో 152 నగరాల్లో మంగళవారం లాంఛనంగా ప్రారంభించారని అందులో మన రాష్ట్రంలో పది నగరాలు ఎంపికచేయగా అనంత నగరపాలక సంస్థకు చోటు దక్కడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ నక్ష ప్రోగ్రాం ద్వారా ప్రస్తుతం వున్నా అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంను వినియోగించి అధికారయంత్రాంగం భూసర్వే నిర్వహించి వారికి ఆస్తులకు సంబంధించి 12 అంకెలతో కూడిన కార్డును ఒన్ నేషన్ ఒన్ కార్డు డిజిటిలైజేషన్ తరహాలో అందజేస్తుందని, దీనివల్ల భవిష్యత్‌లో ఎలాంటి భూ సమస్యలు, వివాదాలు తలెత్తకుండా వుంటుందన్నారు. ఈ సర్వే పట్ల ప్రజలు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా అధికారయంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ సర్వే మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేస్తే కేంద్ర ప్రభుత్వం రూ.30కోట్లు ప్రత్యేక నిధులను అందిపుచ్చుకునే అవకాశం వుంది. ఈ తరహాలోనే మరో రెండు విడతల మ్యాపింగ్ సర్వేలు వుంటాయని వీటికి కూడా మరో రూ.60 కోట్లు నిధులు నగరానికి అందుతాయన్నారు. కేంద్ర ప్రభుత ం నగరాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక దృష్టి సారిస్తోందని వీటిని పాలకులు, అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరించి సద్వినియోగం చేసుకోవాలని ఎంపి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి హాజరైన అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూ 'మున్సిపల్', రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఈసర్వేలో పాల్గొంటాయని, ఎలాంటి అనుమానాలు ప్రజలు ఎదుర్కోవాల్సిన అవసరంలేదని, ఈ సర్వే వల్ల ప్రజలకు మంచి కలుగుతుందన్నారు. నగర మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ నగరాభివృద్ధి కోసం సచివాలయ ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని, నగరం కోసం తాము పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అంతకమునుపు నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి అధ్యర్యలో నక్ష ప్రోగ్రాంకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, నగరప్రణాళిక విభాగం ఇన్‌చార్జ్ ఏసిపి(టిపిఓ) శిరీష, ఇన్‌చార్జ్ మేనేజర్ లక్ష్మిదేవితో పాటు ఇంజనీరింగ్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించం

- పట్టణ నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం కదం తొక్కిన కమ్యూనిస్టులు - తహశీల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా
- ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం చేసేదాకా ఉద్యమం అగదు - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కూడు, గుడ్డ, నీడ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో పేదవాడికి పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు నివేశ స్థలం ఇచ్చి 5 లక్షల వ్యయంతో పక్కా ఇంటి నిర్మాణం చేస్తానని చెప్పి అధికారం చేపట్టినప్పటి నుండి కాలయాపన చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండిపడ్డారు. మంగళవారం తాడిపత్రి పట్టణంలో దాదాపు మూడు వేల మంది పేదవాళ్లతో కలిసి ఇంటి స్థలం, పక్కా ఇంటి నిర్మాణం కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ అధ్యక్షతన భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ పేదలకు బలమైన భరోసా ఇచ్చిందని పట్టణ ప్రజలకు రెండ్లు సెంట్లు నివేశ స్థలం ఇచ్చి 4 లక్షలతో పక్కా ఇంటి నిర్మాణం చేపడతామని పల్లెల్లో మూడు సెంట్ల స్థలం ఇస్తామని నమ్మబలికిందన్నారు. అధికారంలోకి వచ్చాక కూడా ప్రతి కేబినెట్ మీటింగ్‌లో 26 జిల్లాల్లో పేదవాళ్లను గుర్తించి పక్కా ఇంటి నిర్మాణం చేపడతామని రాజకీయాలకు అతీతంగా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాళ్లందరికీ ఇంటి స్థలం దక్కేదాకా కమ్యూనిస్టు పార్టీ తోడుగా వుంటుందన్నారు. అర్జీల రూపంలో ప్రజల నుండి తీసుకున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేర్చి న్యాయం జరిగేదాకా మీ వెంట వుంటామని భరోసా ఇచ్చారు. తాడిపత్రి, మదనపల్లి, కర్నూల్, తదితర పట్టణాల్లో ఇప్పటికే ఇందోళన ఉధృతమైందని ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించాలని సూచించారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు వున్నాయని ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇంటి నిర్మాణం చేసేదాకా పోరాడుతామని లబ్దిదారులు ఎవరూ భయపడాల్సిన పనిలేదని రామకృష్ణ కోరారు. సిపిఐ రాష్ట్రదర్శివర్గసభ్యులు జగదీష్ మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలో అనేక మంది లబ్దిదారులు పక్కా ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా వ్యాప్తంగా ఇదే సమస్య నెలకొందని ఎమ్మెల్యేలు, రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని లబ్దిదారులను గుర్తించాలని సూచించారు. జగన్ హయాంలో సెంటు భూమిలో పక్కా ఇళ్లు నిర్మిస్తే అవి పేదవాడికి సరిపోలేదని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం అయినా పేదల పట్ల ప్రేమ చూపించి పక్కా ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు కూడా పక్కా ఇళ్లు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు, తాడిపత్రి ఇన్‌చార్జ్ రాజారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం కేశవరెడ్డి, నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, గుంతకల్లు నియోజకవర్గం కార్యదర్శి వీరభద్ర, జిల్లా కార్యవర్గసభ్యులు డి.పెద్దయ్య, తాడిపత్రి మండల కార్యదర్శి నాగరంగయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కార్యదర్శి నరసింహయాదవ్, పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, రామాంజి, నాగార్జున, నాగేంద్ర, నరేష్, యాడికి మండల కార్యదర్శి రఫి, పెద్దవడుగూరు మండల కార్యదర్శి వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో సమ్మె విరమించిన శ్రీరామ్ రెడ్డి మంచినీటి పథకం కార్మికులు

- కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోతే తన సొంత నిధుల నుండి చెల్లిస్తామన్న ఎమ్మెల్యే
- హామీకి ఫిదా అయిన కార్మికులు - కార్మికులతో కలిసి మోటార్లు స్విచాన్ చేసిన ఎమ్మెల్యే

కార్మికులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో శ్రీరామ్ రెడ్డి మంచినీటి పథకం అత్యంత ప్రధానమైనది. ఈ పథకం నుండి సుమారు వేయి గ్రామాలకు త్రాగునీరు సరఫరా అవుతుంటుందని అంచనా. అయితే ఈ పథకంలో పని చేసే కార్మికులకు కాంట్రాక్టర్ ద్వారా వేతనాలు చెల్లించే విధానం అమలులో ఉన్నందున తరచూ కాంట్రాక్టర్ నుండి వేతనాలు అందక కార్మికులు సమ్మెకు దిగుతూనే ఉంటారు. దీంతో గ్రామాలలో తాగునీరు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతుంటారు. తాగునీరు సమృద్ధిగా ఉన్నా, కేవలం నిర్వహణ లోపం వల్ల కృత్రిమంగా తాగునీటి ఎద్దడి ఏర్పడుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఆరు మాసాలుగా వేతనాలు చెల్లించడం లేదని 30 మాసాలుగా పిఎఫ్ జమ చేయలేదని శ్రీరామ్ రెడ్డి మంచినీటి పథకం కార్మికులు అకస్మాత్తుగా సోమవారం అర్ధరాత్రి నుండి సమ్మె ప్రకటించారు. దీంతో మంగళవారం తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అధికారులు చాలా వార్డులలో తాగునీరు సరఫరా నిలిచిపోయిందని, ఆయా వార్డుల్లో ప్రత్యేక ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇక గ్రామీణ ప్రాంతాలలోనైతే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అయ్యారు. దీంతో ప్రజలు ఖాళీ బిందెలతో రోడ

02ATP27_02ATP27.qxd 18-02-2025 PM 10:22 Page 1

మల్లేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

హుండీలో లభ్యమైన బంగారు వెండి నాణేలు

కంబదూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ప్రసిద్ధిగాంచిన కంబదూరు కమల మల్లేశ్వర స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించారు. సంవత్సరంలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల హుండీను ఆలయంలో లెక్కించారు. మొత్తం రూ. 258,858 రూపాయలు ఆదాయం లభించినట్లు ఈవో దేవదాస్, ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి తెలిపారు. దీంతోపాటు 1 గ్రాము బంగారు నాణెం , 33 లక్ష్మీ గణపతి దేవతమూర్తులు కలిగిన వెండి నాణేలు భక్తులు కానుకల ద్వారా స్వామివారికి సమర్పించినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీరాములు, గ్రామ పెద్దలు మారుతి, గాజుల కోట హనుమంతరాయుడు, రవి ,మధు, రాజు, సుధ హనుమంతరాయుడు (సన్న) తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు సర్టిఫికెట్ కోర్సు శిక్షణ

బాల్య సంరక్షణ, విద్యపై శిక్షణ

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళ వారం అంగన్వాడీ టీచర్లకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్సును పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 55,607 మంది అంగన్వాడీ టీచర్లకు ఈ శిక్షణ అందిం చనున్నారు. ఇందులో భాగంగా ప్రథమ్ సంస్థ ద్వారా ఆరు రోజుల ఆన్లైన్ శిక్షణను మంగళవారం నుంచి ప్రారంభమైనది జడ్పీహెచ్ఎస్ బ్రహ్మసముద్రం ఉన్నత పాఠశాలల్లో వారికి శిక్షణ ఇవ్వడం జరిగినది . ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి గారు మరియు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో డిఆర్పిలుగా అర్చన, రామాంజనేయులు,జగదీశ్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా మండలం లో 51 మంది అంగన్ వాడి టీచర్స్ మరియు సూపర్ వైసర్ ఖాశీమ్ బీ మేడం గారు పాల్గొనడం జరిగినది.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

కంబదూరు, ఫిబ్రవరి 18 , ప్రభాతవార్త

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రసిద్ధిగాంచిన కంబదూరు కమల మల్లేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను మంగళవారం ఈవో దేవదాస్ తో కలిసి గ్రామ పెద్దలు ఆవిష్కరించారు. మల్లేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 19 నుంచి 26 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నట్లు ఆలయ అధికారులు తెలియజేశారు. మహా శివరాత్రి సందర్భంగా మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా స్వామివారి దర్శనం కోసం వచ్చే వారికి అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

హౌసింగ్ పై ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో మంగళవారం మండల వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో నందకిషోర్ హౌసింగ్ ఏఈ జై చంద్ర ఇంజ నీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా హౌసింగ్ స్కీం కింద ప్రజలకు ఇళ్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఇళ్ల నిర్మాణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి హౌసింగ్ అందెలా చూడాలని అన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు ఉపయోగించండి

-రైతులకు అవగాహన కల్పించిన ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్

-ఉరవకొండ, వెలిగొండ గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్ సూచించారు. ఉరవకొండ పట్టణంతోపాటు మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఏడీఏ పద్మజ మాట్లాడుతూ ప్రతి రైతు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలన్నారు. విచక్షణా రహితంగా ఎరువులు వినియోగించడంవల్ల భూసారం తగ్గిపోయి మిత్ర పురుగులు చనిపోయి పంటకు నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. ప్రతి రైతు జీవన ఎరువులు, ట్రైకోడెర్మా విరిడి, పీఎస్బీ వినియోగించాలన్నారు. ఏవో శుభకర్ మాట్లాడుతూ విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందడానికి వీలుంటుందన్నారు. పప్పుశెనగ పంటకు ఎండు తెగులు ఎక్కువగా ఉందని పప్పుశెనగ సాగు చేసిన రైతులు తప్పక పంట మార్పిడిను పాటించాలన్నారు. కంది పంటలో అధిక దిగుబడులు సాధించడానికి నూతన వంగడాలను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భరత్, ఆత్మ బీటీఎం కిన్నెర, రైతు సేవా కేంద్రాల సిబ్బంది లక్ష్మిదేవి, లీల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బిసి వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు, వార్డెన్లు కృషి చేయాలని వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి సుబ్బరాయుడు తెలిపారు మంగళవారం హిందూపురంలోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో వార్డెన్ లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రత పై వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని విద్యార్థులు అనారోగ్యానికి గురైనప్పుడు వెంటనే స్పందించి చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు విద్యార్థులతో వసతి గృహ సంక్షేమ అధికారులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు చిన్నయ్య బాబు, ఓబుల్ రెడ్డి, సుధా, సరస్వతి, చాంద్ భాషా సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాల్లో ఇంటర్ ప్రవేశ దరఖాస్తులు ప్రారంభం

హిందూపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకులాల్లో 202526కు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు మొదలయ్యాయి. మార్చి 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. బాలురకు 1,340, బాలికలకు 1,340 సీట్లు ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. టెన్త్ పాసైన, ఈ ఏడాది పరీక్షలు రాయబోతున్నవారు అర్హులు. 3182025 నాటికి వయసు 17 ఏళ్లకు మించరాదు. కుటుంబ వార్షికాదాయం రూ. లక్షలోపు ఉండాలి. ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

చేనేత సబ్సిడీ పథకాలను పునరుద్ధరించండి

శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

చేనేత కార్మికుల కు సిల్క్ సబ్సిడీ రూ. 24,000 పథకం పునరుద్ధరించాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలని చేనేత ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో హిందూ పురం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. మంగళవారం ఎమ్మెల్యేకార్యాలయంలో చేనేత కార్మికులు వచ్చే సమస్యను విన్నవించడంతో ఈ విషయంపై శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఆలయంలో దొంగతనం..

- మరో ఆలయంలో చోరీకి విఫల యత్నం

- ద్విచక్ర వాహనానికి నిప్పు

హిందూపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

హుండి పగలగొట్టిన దృశ్యం

స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులమతి రోడ్ లో ఉన్న శ్రీ గంగమ్మ దేవాలయంలో మంగళవారం తెల్లవారుజామున దొంగలు పడ్డారు. ఆలయంలో హుండీ పగలగొట్టిన దొంగలు అందులోని వేలాది రూపాయల సొమ్మును అపహరించారు. అదేవిధంగా ఈ ఆలయానికి సమీపంలోని శ్రీకంఠశ్వర స్వామి ఆలయంలో చోరీకి విఫలయత్నం చేశారు. హుండీ పగలగొట్టేందుకు ప్రయత్నించగా వీలు కాకపోవడంతో వెనుతిరిగారు. ఈ రెండు ఆలయాల్లో సీసీ కెమెరాలు పనిచేయట్లేదు అని తెలిసింది. ఇదిలా ఉండగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సడ్లపల్లి లో ఓ ఇంటి వద్ద నిలిపి ఉంచిన కృష్ణవేణి అనే యువతికి చెందిన ద్విచక్రవాహనానికి రాత్రి వేళ గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు.

కాలిపోయిన ద్విచక్ర వాహనం

తెలంగాణ బీజేపీ నేత చికోటి ప్రవీణ్ కుమార్‌కు ఘన స్వాగతం

-క్రేన్ సాయంతో గజమాలతో స్వాగతం పలికిన వాల్మీకి సురేంద్ర

-సూర్యనారాయణస్వామి ఆలయం సందర్శన, ప్రత్యేక పూజలు

ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తెలంగాణ బీజేపీ నేత చికోటి ప్రవీణ్ కుమార్‌కు క్రేన్ సాయంతో గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేత, ధర్మరక్ష వ్యవస్థాపకులు, గోరక్షకులు చికోటి ప్రవీణ్ కుమార్‌కు ఉరవకొండలో ఘన స్వాగతం లభిం చింది. ఛత్రపతి శివాజీ జయంతో త్సవంలో భాగం గా గుంతకల్లులో జరిగే బైక్ ర్యాలీకు హాజరుకావడానికిగాను చికోటి ప్రవీణ్ కుమార్ మంగళవారం ఉరవకొండకు రాగా స్థానిక బీజేపీ నాయకులు వాల్మీకి సురేంద్ర పట్టణ బైపాస్ కేకే పెట్రోల్ బంకువద్ద అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో క్రేన్ సాయంతో గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆయన అక్కడి నుండి భారీ వాహన శ్రేణి నడుమ మండల పరిధిలోని బూదగవి గ్రామం చేరుకొని అక్కడ వెలసిన ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చికోటి ప్రవీణ్ కుమార్‌కు వాల్మీకి సురేంద్రతోపాటు అర్చకులు, ఆలయ కమిటీ బాధ్యులు సూర్యనారాయణస్వామి ఆలయ విశిష్టతను తెలియజేశారు. ఆయన వెంట బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ, స్థానిక బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.


బూదగవి సూర్యనారాయణస్వామి సందర్శన అనంతరం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ బాధ్యులతో చికోటి ప్రవీణ్ కుమార్

వైఎస్ఆర్ కార్యకర్తను పరామర్శించిన యువనాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి

కార్యకర్త యోగక్షేమాలు తెలుసుకుంటున్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి

కణేకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

మంగళవారం కణేకల్లు పట్టణం నుండు వైఎస్సార్సీపీ నాయకుడు వీరేష్ కు అనారోగ్యంతో కాలుకు ఆపరేషన్చేయడం జరిగిన విషయం తెలుసుకున్న రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందర్డ్డి, తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి బాధితుని ఇంటి వద్దకు వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, పార్టీనాగిరెడ్డి, ఆదిసద్గురు, చంద్రశేఖర్ రెడ్డి, హనుమంతరావు, కల్యకుర్తి భాస్కర్రెడ్డి, మారన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఆరు రోజులపాటు శిక్షణ తరగతులు

కణేకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

ప్రారంభమైన అంగన్వాడీ టీచర్ల శిక్షణ తరగతులు

పట్టణంలో మంగళవారం జ్ఞాతజ్యోతి కార్యక్రమం ద్వారా ప్రథమ్ వారి సహకారంతో డిపార్టెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ అండ్ ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సమగ్ర శిక్షణ మరియు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యూకేషన్ రీసెర్చ్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సపోర్టింగ్ ఆంధ్ర ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రోగ్రాం 120 రోజుల జ్ఞాన జ్యోతి సర్టిఫికేట్ కోర్సు ట్రైనింగ్ అంగర్వాడి టీచర్స్ కి ప్రీస్కూల్ బలోపేతనం చేయడానికి కళ్యాణదుర్గం ప్రాజెక్టు మరాయు కణేకల్లు ప్రాజెక్టులలో నాలుగు మండలాల్లోనూ హైస్కూల్ లో ఆరు రోజుల పాటు శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించడం జరుతుంది. ఈ కార్యక్రమంలో డిఆర్పీలుగా శిక్షణ తీసుకుంటున్నటువంటి ఎస్జీటీ టీచర్స్, కి.ఓబన్న, డి.అనిల్, జై.రామాంజినేయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమ, గీత, శాంతి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంకు హాజరైన విప్ కాలవ శ్రీనివాసులు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం.

కణేకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

కణేకల్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మరియప్ప కుమార్తె కర్ణాటకలోని హుబ్లిలో నూతన గృహప్రవేశంకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హాజర అయ్యారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేలూరి మరియప్ప ఆహ్వానం మేరకు విప్ కాలవ హాజరై వారికి అభినందనలు తెలిపారు.

రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మల్లెల ప్రసాద్ ఏకగ్రీవం

కణేకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

ఎన్నికైన మల్లెల ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

ఆంధ్రప్రదేశ్ పిడిఎస్యూ విద్యార్థి సంఘం రాష్ట్ర సభ్యునిగా మల్లెల ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కణేకల్లు మండల కార్యదర్శి వంపీ ఆంధ్రా మాట్లాడుతూ చిన్న కారణాలతో 2013లో రెండుగా చీలిపోయి, కొంత నష్టాన్ని చవిచూసిందని, గత రెండేళ్లుగా రెండు సంస్థలు చర్చించుకున్న ఫలితంగా ఈ నెల 14న నెల్లూరు నగరంలో రెండు సంఘాలు ఒకటిగా ఏర్పడ్డాయి అన్నారు. మంగళవారం స్థానిక కణేకల్లు మండలంలో పీడీఎస్యి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్‌కు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికనై సందర్భంగా సన్మానం కార్యక్రమం ఆ సంఘం సభ్యులు నిర్వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా ప్రైవేటీకరణ, విద్యా కాషాయకరణ ముమ్మరం చేసిందన్నారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా యూజీసీని సవరిస్తూ రాష్ట్రాల ఫెడరల్ హక్కులను దెబ్బతీసేవిధంగా చర్యలు తీసుకుందన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ, నిరుద్యోగులకు మొండి చేయి చూపించారని ఆరోపించారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం నాలుగు శాతం మాత్రమే నిధులు విడుదల చేయటం దుర్మార్గమని, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చేందారని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని ఇంకా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఖాలీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మెటిక్స్ చారీలు పెంచాలని పెండింగ్లో ఉన్న రూ.3వేల కోట్ల ఫీజు బకాయిలను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ కణేకల్లు మండల కార్యదర్శి మహింద్రా, చిన్నెశేవ, ఫణీంద్ర, అరుడప్ప, నింకేష్, నవీన్, హనుమేష్, శివమూర్తి, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ జయప్ప

మండల కేంద్రమైన లేపాక్షిలో వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం మండల వ్యవసాయాధికారి శ్రీలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ మండలంలోని భూమి వున్న ప్రతి ఒక్క రైతు కూడా తమ పరిధిలో వున్న రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతు సేవా కేంద్రం అధికారి ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని 11 అంకెల విశిష్ట నెంబర్‌ను పొందాలని రైతులను కోరారు. అదేవిధంగా రాగి పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి శ్రీలత మాట్లాడుతూ రాగి పంటకు క్వింటాలుకు కనీస మద్దతు ధర 4290 రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని కావునా రబీలో రాగి పంట వేసిన రైతులు తప్పక ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పట్టు పరిశ్రమశాఖ అధికారి చంద్రమోహన్, ఉద్యానశాఖ అధికారి హెచ్ఇఒ లక్ష్మినారాయణ వారి శాఖల్లో అమలవుతున్న పథకాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, టిడిపి నాయకులు సూర్యప్రకాష్, సిటీ ఆంజనేయులు, రైతులు, రైతు సేవా సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బహుమతులు అందచేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి కృషి చేస్తోందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్‌లు పేర్కొన్నారు. మండలంలోని తొండపాడు శ్రీబొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఇందులో భాగంగా నిర్వహించిన రాతిదూలం పోటీల ముగింపు వేడులకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు సంతోషంగా వుంటే సమాజం అన్ని విధాల బాగుంటుందన్నారు. ప్రజల్లో ఉత్సాహం కల్పించేందుకు ఇలాంటి పోటీలు ఉపకరిస్తాయన్నారు. అనంతరం రెండు పళ్ల, 6 పళ్ల సీనియర్ వృషభ రాజములకు వేర్వేరు మూడు కేటగిరిల్లో గెలుపొందిన వృషభాల యజమానులకు నగదు బహుమతిని వారు అందచేశారు. ఆయా విభాగాల్లో లక్షల రూపాయల విలువైన బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, దేవస్థానం కమిటీ చైర్మన్ రంగసామిరెడ్డియాదవ్, చిన్నరెడ్డియాదవ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దృష్టిలోప పరీక్షలు

ఉచితంగా కళ్ళ అద్దాల పంపిణీ

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్ కుమార్, కంటి వైద్య నిపుణులు డాక్టర్. సంయుక్త ఆధ్వర్యంలో దృష్టిలోప పరీక్షలు నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని కేజీబీవి, ఉన్నత పాఠశాల (నార్త్) పాఠశాలల్లో 45 మంది విద్యార్థులకు దృష్టిలోప పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ తల్లితండ్రులు విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వాలని, ప్రధానంగా కంటి చూపు ఆరోగ్యాన్ని అందించే క్యారెట్, ఆకుకూరలు, చేపలు లాంటి ఆహారాన్ని ఇవ్వాలని సూచించారు.

ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ చేసిన డిఎస్పి వెంకటేశ్వర్లు

గుడిబండ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

ఫిర్యాదు దారులను విచారిస్తున్న డిఎస్పీ

మండల కేంద్రం లో పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు పర్యటించి గత కొన్ని రోజుల క్రితం మడకశిర వైసీపీ నమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్ లపై గుడిబండ జడ్పిటిసి భూతరాజును కులం పేరుతో దూషించారని స్థానిక పోలీస్ స్టేషన్ లో శివకుమార్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా మంగళవారం పెనుగొండ డిఎస్పీ వెంకటేశ్వర్లు ఫిర్యాదుదారుడు భూతరాజు,సాక్షులను విచారించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు వెంట సిఐ రాజ్ కుమార్, ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన కంది పంట.

10 ఎకరాల్లో కంది పంట బుగ్గి...భారీగా ఆస్తి నష్టం

గోరంట్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కాలి బూడిదవుతున్న కంది పంట కుప్పలు.

ఆరుగాలం శ్రమించి కష్టపడి సాగుచేసిన కంది పంటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయి రైతులకు తీరని నష్టం వాటిలిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది,మండలం లోని వానవోలు తండాలో అగ్ని ప్రమాదంతో చేతికొచ్చిన 10 ఎకరాల కంది పంట మరియు నూర్పిడికి ఏర్పాటు చేసిన కందికాయ కుప్పలు కాలి బూడిదయ్యాయి, ఈ సంఘటన గోరంట్ల మండల పరిధిలోని వానవోలు తాండ గ్రామ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో చోటుచేసుకుంది, వానవోలు తండాకు చెందిన కుంటి సోమలానాయక్, తిప్పే నాయక్, రామచంద్రనాయక్ లకుచెందిన పది ఎకరాల కంది పంట కోతకు వచ్చింది. అలాగే నూర్పిడికి ఏర్పాటు చేసిన కంది కాయల కుప్పలు అనుకొని పరిసరాల్లో బీడు భూములు ఉన్నాయి, గుర్తుతెలియని వ్యక్తులు ఈ బీడు భూములు లో ఉన్న గడ్డికి నిప్పు పెట్టగా దీనికి తోడు గాలులు వీస్తుండడంతో పెద్ద ఎత్తున కంది పంటలకు నూర్పిడి కుప్పలకు నిప్పులు చెలరేగాయి. దీంతో గ్రామస్తులు పరిసర ప్రాంతాల రైతులు నిప్పులు ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నించిన ఫలితం లేకపోయింది, దీంతో బాధిత రైతులకు లక్షల్లో పంట నష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు.ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

లేపాక్షి బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానిస్తున్న చైర్మన్ రామానందన్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో ఈ నెల 25 నుండి మార్చి 1వతేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్‌ను లేపాక్షి ఆలయకమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ లేపాక్షిలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా లేపాక్షిలోప్రత్యేకకార్యక్రమాలు సాంస్కృతికనృత్యాలు బ్రహ్మరథోత్సవం, చండీయాగం,పూలపల్లకి ఉత్సవాలునిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

ఎస్ఆర్ విద్యా సంస్థలను సీజ్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ విద్యార్థి మృతికి కారణమైన కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి మృతదేహంతో కళాశాల గేటు వద్ద తల్లిదండ్రులతో కలిసి ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి డిమాండ్ చేశారు. అనంతపురం నగర శివారులో రుద్రంపేట బైపాస్ ఆల మూరు రోడ్డు ప్రాంతంలో ఉన్న ఎస్సార్ జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంచదువుతున్న శ్రీకాంత్ అనే విద్యార్థి హాస్టల్ క్యాంపస్ నుంచి నైటు బయటకు వెళ్లి ఉదయానికి పక్కన ఉన్న దానిమ్మ చెట్టుకు ఉరివేసుకుని మరణించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు హనుమంతరాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. ఎస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థి మరణా నికి కారణమైన యాజమాన్య ంపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆర్ఐఓ స్పందించి విద్యార్థి మృతికి కారణమైన ఎస్సార్ విద్యా సంస్థలను సీజ్ చేయాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ మంజునాథ్, ఎస్కేయూ కార్యదర్శి రమణ య్య, నాయకులు సాయి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు ఎమ్.షరీఫ్‌కు అభినందనలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇమామ్, మోజన్లకు గౌరవ వేత నం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖకు రూ.45 కోట్లు విడుదల చేసిన సందర్భంగా ప్రభుత్వానికి ముస్లిం సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారుడు ఎం.ఏ.షరీఫ్ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన సందర్భంగా అనంతపురం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో పలు ముస్లిం మైనార్టీ సంఘాలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఫరూక్ మహ్మద్, షేక్షావలి, జీలాన్ ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలియజేస్తున్న దృశ్యం

సహచట్టంపై పారదర్శకత ఉండాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాలలో సహచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధ రరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు స.హ.చట్టం జిల్లా అధ్యక్షుడు ఎ.హొన్నూరప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శ కత, అధికారులు జవాబుదారిగా ఉండాలని, సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స.హ.చట్టం సభ్యులు ఇమామ్, ఎఓ శ్రీనాథ్, జాతీయ సేవ పథకం పిఓలు జి.ఆనంద్‌బాబు, ఎస్.పురుషోత్తం ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

: మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఎ.హొన్నూరప్ప

కార్పోరేషన్ల రుణదరఖాస్తుల పరిశీలన

బ్యాంకర్లతో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

రుణ దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా బిపిఎల్ కుటుంబాలకు చెందిన బిసి, రెడ్డి, కమ్మ, కాపు, కమ్మరి, శాలి వాహన నిరుద్యోగ అభ్య ర్థులు రుణాలమ ంజూరు కొరకు దరఖా స్తు చేసుకున్న పలువురు నిరు ద్యోగ యువత సర్టిఫికెట్లను పరిశీ లన చేసినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం మండల పరిధిలోని వెంకటాంపల్లి కెనరా బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్లూరు, ఆంధ్రప్రగతి బ్యాంకు గార్లదిన్నె పరిధిలో నమోదు చేసుకున్న అభ్యర్థులు మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఆధాయ ధృవీకరణ, కుల ధృవీకరణ పత్రాలు దరఖాస్తు దారులకు చదువుకు సంబంధించిన సర్టిపికెట్లు పరిశీలించినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు.

అనంత బాలోత్సవ ప్రతిభావంతులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్న అనంత బాలోత్సవం కార్యక్రమంలో నారాయణ పాఠశాల రాంనగర్ నుంచి విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను కనపరిచారు. దీనిలో భాగంగా చిన్నారులు విచిత్ర వేషధారణలతో తెలుగు, ఇంగ్లీష్ రైమ్స్ ఆలాపనలతో అందరిని ఆకట్టుకునేలా ప్రదర్శించారు. ఒకటవ తరగతి చదువుతున్న జి.హన్విత వృక్షాల యొక్క ప్రాముఖ్యతను ఎంతో చక్కగా రైమ్స్‌తో మంచి వేషధారణలతో వివరించడం జరిగింది. మొదటి బహుమతి అందుకున్నది. అందుకుగాను పాఠశాల ఏజిఎం సుధాకర్, ప్రిన్సిపాల్ నీలిమ, ఎఒ నయాజ్, వైస్‌ప్రిన్సిపాల్ విక్టోరియా, సుమంత్ తదితరులు హన్షితను, పాల్గొన్న విద్యార్థులను అభినందించడం జరిగింది. జి.హన్వితను ఇలాంటి కార్యక్రమాలలో, క్లాసిక్ డాన్స్‌లో కూడా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు రాజ్యలక్ష్మి, ఎర్రిస్వామి (టీచర్) ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శిని అభినందించారు.

విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

అవినీతికి పాల్పడకుండా, సమయపాలనతో వ్యవహరించండి

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అవినీతికి తావు లేకుం డా సమయపాలన పాటిస్తూ విధిగా వారికి కేటాయించిన యూనిఫామ్‌తో విధులకు హాజ రుకావాలని ఆస్పత్రి సూపరి ంటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఆదేశించారు మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రి సిబ్బందితో ఆసుపత్రి అడ్మినిస్ట్రేట ివ్ ఆఫీసర్ మల్లికార్జున తో కలిసి సమావేశం నిర్వహించిన ఈ సందర్భంగా మాట్లా డుతూ వైద్య సేవలు అందించడానికి ఎలాంటి అవినీతి అక్రమాలు చేయకుండా సిబ్బంది సమయపాలన పాటించాలని విధిగా యూనిఫామ్ ధరించాలని దిశ నిర్దేశం చేశారు జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ప్రభుత్వ వైద్యశాలకు ఆకస్మిక తనిఖీలు చేసే అవకాశం ఉన్నందున సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండా లని సూచించారు. ఈ కార్యక్రమంలో.ఎస్.ఆర్. యమ్.ఓ డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ ఆర్ఎంవోస్ డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ , నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి ఆదేశాలిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.ఎస్.ఎస్ వెంకటేశ్వరరావు

ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన అనంతపురం వాల్మీకి జిల్లా వాల్మీకి బోయ సంఘం నేతలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతను మంగళవారం వారి కార్యాలయంలో కలిశారు. రాష్ట్రంలో దాదాపు 50 లక్షల జనాభా కలిగిన వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చాలని, వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అదే విధంగా రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అంశం మీద అసెంబ్లీలో తమ గళం వినిపిం చాల్సిందిగా ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు మాధవయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిరవి, యూత్ వింగ్ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ క్రాంతికుమార్, నగర మహిళా అధ్యక్షురాలు మంజుల, ప్రొఫెషనల్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, టౌన్ ప్రధాన కార్యదర్శి ముత్యాలు, రాప్తాడు సాకే నారాయ ణస్వామి, జూటూరు రామకృష్ణ, చెడిపోతుల గంగాధర్, రాప్తాడు యూత్ వింగ్ ప్రెసిడెంట్ మోహన్, చెడిపోతుల లక్ష్మినారాయణ, రాజ్‌కుమార్, చెడిపోతుల కేశవ, తదితరులు ఉన్నారు.

పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న వాల్మీకి బోయ సంఘం నేతలు

నందమూరి తారకరత్నను ఎప్పటికీ మరువలేం - సినిమా పరంగానే కాకుండా టీడీపీకి ఎంతో చేశారు - అర్బన్ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నందమూరి తారకరత్నను తెలుగుదేశం పార్టీ శ్రేణులుగా, నందమూరి అభిమానులుగా ఎప్పటికీ మరువలేమని అర్బన్ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు అర్బన్ టిడిపి కార్యాల యంలో నందమూరి తారకత్న 2వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తారకరత్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేఎం బాషా, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు మణికంఠ బాబు, బెస్త అంజి, మున్వర్, ర ఆమలింగం, టైలర్ శీన, రజాక్, కరణం సత్తి, హరి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

జోహార్లు తెలియజేస్తున్న టిడిపి నేతలు

పారిశుద్ధంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు -కమిషనర్ బాలస్వామి

ఇంజనీరింగ్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి

అనంతపురం, ఫి బ్రవరి 18 ప్రభాతవార్త

నగరంలో పారిశుద్ధ నిర్వహణ లో నిర్వక్ష్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు వుంటాయని నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి హెచ్చరించారు. మంగళవారం నగరంలోని రామ్ నగర్, కోవ్వూరునగర్, రహమత్‌నగర్, గుల్జార్‌పేట తదితర ప్రాంతాలను పర్యటిం చగా పలు చోట్ల మురికికాల్వలు, రోడ్లపై చెత్త పేరుకుపోవడం వంటివాటిని గుర్తించి సంబంధిత అధికారులపై ఆగ్రహావం వ్యక్తం చేస్తూ ఎక్కడైతే పనులు చేయి స్తారో వాటికి సంబంధించిన ఫోటోలను పంపించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందితో పాటు పర్యవేక్షణా అధికారులపై చర్యలుంటాయని హెచ్చరించారు. సాయంత్రం తన ఛాంబర్‌లో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి భవిష్ య త్ వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చేపట్టాల్సిన విధివిధానలపై సుధీర్ఘంగా చర్చించి అందుకు సంబంధించి ముందస్తు ప్రణాళికను రూపొందించా లన్నారు. అదేవిధంగా ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొచ్చి త్వరితగతిన పరిష్కరించుకోవాలని, ప్రధానంగా మంచినీటి సరఫరాపై ప్రత్యేక నిఘా నిరంతరం వుంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే కార్యాలయంలో ఆయా శాఖల్లో ఏవైనా పెండింగ్ ఫైల్స్ వుంటే త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీరు భాస్కర్‌రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జాకీర్‌హుసేన్‌తో పాటు డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన మొదటి రోడ్డు శివాలయం నేటి నుండి శివరాత్రి మహోత్సవాలు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన మొదటి రోడ్డు శివాలయం

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్ర వరి 18 ప్రభాతవా ర్తమహాశి వరాత్రి బ్రహ్మోత్సవాలు అనంతపురం మొదటి రోడ్డు శివాలయంలో నేటి నుండి ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు పది రోజులపాటు వివిధ వాహన సేవలతో పాటు ప్రత్యేక అలంక రణ కార్యక్రమాలు గ్రామోత్సవం సంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహిస్తామని ఈవో తెలిపారు. కావున భక్తులు బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

రైతు విశిష్ట సంఖ్య నమోదును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిలిపి వేయాలి. సిపిఎం

అనంతపురం, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త బ్యూరో)

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆఘమేఘాల మీద రాష్ట్ర ప్రభుత్వం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య (భూ ఆధార్) నమోదు చేయాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నది అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప ఓ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. భూ ఆధార్ నమోదు చేసుకున్న వారికి మాత్రమే పి. ఎం కిసాన్ సమ్మాన్ నిధి అని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, పంటల బీమా వంటి రైతు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఆరోపించారు. భూ ఆధార్ నమోదు కాని వారికి సంక్షేమ పథకాలు వర్తించవని బెదిరింపులకు ప్రభుత్వం పాల్పడడం సరైంది కాదని సిపిఎం అనంతపురము జిల్లా కమిటీ భావిస్తున్నది.

భూ ఆధార్ సమోదు ప్రక్రియలో భూమిలేని లక్షలాదిమంది కౌలు రైతులకు ఎలాంటి గుర్తింపు ఉండదని, రాష్ట్రంలో 35 లక్షల మంది కౌలు రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కావు, చుక్కల భూముల ఉన్న రైతుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చూపక పోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది అన్నారు. అనంతపురము జిల్లాలో 7080శాతం మంది రైతులు అస్సైన్మెంట్ భూములు ప్రభుత్వం ద్వారా లబ్ది పొందినవారే ఉన్నారు. వారి నోట్లో దుమ్ముకొట్టడానికి కేంద్రం ప్రభుత్వం అడుగుజాడల్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అప్పుల కోసం రైతుల భూములను ఫణంగా పెట్టుతున్నది ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వం భూమి మీద నుండి రైతును దూరం చేసి వారి భూములను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే దానిలో భాగమే రీసర్వే,భూ ఆధార్ నమోదు చేస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న భూ ఆధార్ నమోదు రైతులు కొరకా, కార్పొరేట్ కంపెనీల కొరకా అని సిపిఎం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నది. అగ్రి స్టాక్ (ఎపి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పేరుతో భూ ఆధార్ (రైతు విశిష్ట సంఖ్య) నమోదు పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కొరకు తెచ్చిన రైతు వ్యతిరేక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేస్తుందని ఆయన విమర్శించారు

విద్యార్థులు కడుపుకొట్టి పై స్థాయిలకు నజరాన

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అత్యంత నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు మాత్రమే ఈ ప్రభుత్వ హాస్టళ్ళలో ఉండగా, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలకు పూర్తి స్థాయిలో అందకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కార్చే విధంగా బిసి సంక్షేమ హాస్టళ్ళ వ్యవస్థ పనిచేస్తుండడం శోచనీయం. ఇప్పటికైనా ప్రభుత్వం బిసి సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణలో సమూల మార్పులు తీసుకువచ్చి, పారదర్శకంగా వ్యవహరించేలా ఉన్నతాధికారులకు దిశానిర్దేశ్యం చేయడం ద్వారా నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. బిసి సంక్షేమ శాఖ హాస్టళ్ళు లోపాలపై వరుసకథనాలు ప్రభాతవార్త వెలుగుచూపుతున్నప్పటికీ ఆ అధికారుల తీరులో మార్పు రాకపోగ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుండడం విచారకరం. ఈ విషయమై ఎబిసిడబ్ల్యూఓ నంబ్బరాయుడును వివరణ కోరగా, చికెన్ రేట్లు తనకు తెలియవని, సంబంధిత వార్డెన్లను అడిగి తెలుసుకుంటానని చెప్పడం గమనార్హం. ఒక డివిజన్ స్థాయి అధికారికి ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారం తెలుసుకోవాల్సిన బాధ్యత ఉండగా, ఈ విధంగా సమాధానం ఇవ్వడం ఆశ్చర్యానికిగురి చేస్తున్నది.

ఇన్‌సెట్‌లో భోజనం తినలేక ప్రక్కనే బండపై పడేసిన దృశ్యం

నీళ్ళు ఎక్కువగా వేసి వండిన చికెన్ కూర దృశ్యం

జగన్...అసెంబ్లీకు రా.. చర్చిద్దాం..!

(మొదటి పేజీ తరువాయి) చేసిన పాపాలలో మీరు భాగ్యస్వామ్యులు కాబట్టి మీరు కచ్చితంగా శిక్షను అనుభవించక తప్పదని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సొంత మీ బాబాయిని చంపితే హంతకులను కాపాడే నేరచరిత్రను కలిగిన నీ నుంచి ఇంతకంటే మంచి మాటలు రాష్ట్ర ప్రజలు ఆశించడం మా అవివేకం అవుతుందన్నారు .

సీఎం చంద్రబాబు , పోలీస్ వ్యవస్థ గురించి మాట్లాడుతున్నావు గతంలో నీ ప్రభుత్వంలో నీవు ఏమి చేసావు ఒక్కసారి నీ మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలని జగన్మోహన్ రెడ్డికి తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత గా నీకు అవకాశం లేదు కాబట్టి ప్రత్యర్థి పార్టీ నాయకుడిగా చూడమని ఆయన తెలిపారు. వంశి అనే వ్యక్తి గన్నవరం నియోజకవర్గంలో చేయనటువంటి దుర్మార్గాలు లేవు సత్యవర్ధనని ఒక దళితుడు టిడిపి ఆఫీసులో పని చేసే వ్యక్తి టిడిపి పార్టీ ఆఫీసును తగలబెట్టిన వ్యక్తుల పైన ఆఫీసులో పని చేసే వ్యక్తిగా కంప్లైంట్ ఇస్తే అతనిని కిడ్నాప్ చేసి దాడి చేసి ఒక రకంగా హత్య చేస్తే కేసు ఉండదు కదా అనే ఆలోచించే దుర్మార్గులని అసలు ఏ తప్పు చేయలేదని న్యాయస్థానంలో వాంగ్మూలం ఏ రకంగా ఇప్పించారని . దాన్ని ఎందుకు జగన్మోహన్ రెడ్డి విస్మరిస్తున్నారన్నారు . గత ప్రభుత్వంలో అవాల డబ్బులను వైసిపి నాయకులు దేశం దాటించడంలో సిద్ధ హస్తమైనటువంటి వంశీ ఏ తప్పు చేయలేదని అమాయకుడు అని చెప్పడం జగన్మోహన్ రెడ్డి వైఖరి ఏదైతే ఉందో అది హాస్యస్పదమని ఎమ్మెల్యే రాజు అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్లు దాసిరెడ్డి , గణేష్ , తదితరులు పాల్గొన్నారు ,

స్టైఫండ్ ఇవ్వలేదు...రెమ్యూనరేషన్ ఇవ్వలేదు...!

నెలల తరబడి ఎదురుచూస్తున్న అభ్యర్థులు - గత ఎడాది మే 24 నుండి 60 రోజులు గ్రూప్-2 మెయిన్ ఉచిత శిక్షణ - నవంబర్ 16 నుండి 60 రోజులు డీఎస్సీ ఉచిత శిక్షణ - స్వయంగా స్టడీ మెటీరియల్‌ను కొనుగోలు చేసిన అభ్యర్థులు - కొనుగోలు బిల్లులు అందజేసినా ఇవ్వని వైనం తెలిసినా పట్టించుకోని బీసీ స్టడీసర్కిల్ ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ పొందిన అభ్యర్థులకు స్టైఫండ్ రాలేదు. బోధించిన ఫ్యాకల్టీలకు రెమ్యూనరేషన్ కూడా రాలేదు. దీంతో అభ్యర్థులు, ఫ్యాకల్టీలు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయం సంబంధిత ఉన్నతాధికారులకు తెలిసినా కూడా పట్టించుకోకపోవడం గమనార్హం.

జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో గత ఎడాది మే 24 నుండి జూలై 28వ తేదీ వరకు గ్రూప్-2 మెయిల్ పరీక్ష 60 రోజుల పాటు ఉచిత శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణకు 49 మంది అభ్యర్థులు హాజరైయ్యారు. ఈ ఉచిత శిక్షణకు హాజరైన అభ్యర్థులకు నెలకు రూ.1500 చొప్పున రెండు నెలలకు 3 వేలు స్టైఫండ్, స్టడీ మెటీరియల్‌కు రూ.1000 చెల్లిస్తారు. వీరికి మొత్తం రూ.5,8,500లు చెల్లించాల్సి వుంది. అదే విధంగా ఫ్యాకల్టీలకు గంటన్నరకు రూ.1000 చొప్పున రెమ్యూనరేషన్ చెల్లిస్తారు. అలా 14 మంది ఫ్యాకల్టీలు 299 గంటలు బోధించడం జరిగింది. వీరికి రూ.2.99 లక్షలు చెల్లించాల్సి వుంది. అంతే కాకుండా గత ఎడాది నవంబర్ 16 నుండి జనవరి 31వ తేదీ వరకు 60 రోజుల పాటు ఉచిత శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణకు 60 మంది అభ్యర్థులు హాజరైయ్యారు. అందులో ఎస్టీటీలు 93 మంది, స్కూల్ అసిస్టెంట్లు 35 మంది మొత్తం 128 మంది అభ్యర్థులు శిక్షణ పొందారు. వీరికి కూడా ఒక నెలకు స్టైఫండ్ రూ.1500 చొప్పున రూ.3 వేలు చెల్లించాల్సి వుంది. అలాగే స్టడీ మెటీరియల్ కోసం రూ.1000లు చెల్లించాలి. గతంలో అధికారులే స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేసేవారు. అయితే కొత్త నిబంధనల ప్రకారంగా అభ్యర్థులే స్టడీ మెటీరియల్‌ను కొనుగోలు చేసి బిల్లులు అందజేస్తే వారి ఖాతాల్లో ఆ నగదు చెల్లిస్తారు. అలాగే ఫ్యాకల్టీలకు ఒకరు గంటలన్నపాటు బోధిస్తే రూ.600లు రెమ్యూనరేషన్ చెల్లిస్తారు. ఇలా దాదాపు 10 మందికి ఇంత వరకు చెల్లించకపోవడం గమనార్హం. గతంలో ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిల్‌కే నిధులను మంజూరు చేస్తుండేది. అప్పుడు అధికారులు పోటీ పరీక్షల శిక్షణ ముగిసిన వెంటనే అభ్యర్థులు, ఫ్యాకల్టీలకు వారి పేర్లతో స్టైఫండ్, రెమ్యూనరేషన్‌ను చెక్కుల రూపంలో చెల్లించేవారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో బీసీ స్టడీ సర్కిల్స్‌కు ఎలాంటి నిధులు మంజూరు చేయడం లేదు. దీంతో అభ్యర్థులు, ఫ్యాకల్టీల పేర్లతో సిఎఫ్ఎంఎస్ ఐడిలు క్రియేట్ చేసి అందుకు సంబంధించిన బిల్లులను తయారు చేసి రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తే అక్కడ పరిశీలించి స్టైఫండ్, రెమ్యూనరేషన్‌ను వారి వారి ఖాతాల్లో జమ చేస్తారు. కానీ గ్రూప్-2 మెయిల్ పరీక్ష ఉచిత శిక్షణ ముగిసి ఇప్పటికీ దాదాపు ఏడు నెలలు అవుతోంది. ఇందుకు సంబంధించిన బిల్లులను కూడా బీసీ స్టడీ సర్కిల్ నుండి రాష్ట్ర కార్యాలయానికి ఎప్పుడో పంపించారు. కానీ ఇంత వరకు అభ్యర్థులకు స్టైఫండ్, ఫ్యాకల్టీలకు రెమ్యూనరేషన్ మంజూరు చేయకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అంతే కాకుండా డీఎస్సీ శిక్షణ ముగిసి కూడా దాదాపు 20 రోజులు అవుతోంది. అభ్యర్థులు కూడా వారి ఖాతా వివరాలు, మెటీరియల్ కొనుగోలు బిల్లులను దాదాపు 80 మందికి పైగా అందజేశారు. కానీ ఇంత వరకు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ అధికారులు సిఎఫ్ ఎంఎస్ ఐడిలు క్రియేట్, బిల్లులు తయారు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రూప్-2 మెయిల్, డీఎస్సీ ఉచిత శిక్షణ అభ్యర్థులకు స్టైఫండ్, ఫ్యాకల్టీలకు రెమ్యూనరేషన్‌ను వెంటనే మంజూరు చేయాలని అభ్యర్థులు, ఫ్యాకల్టీలు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. ఫ్యాకల్టీలకు కూడా రెమ్యూనరేషన్ చెల్లించలేదు. డీఎస్సీ ఉచిత శిక్షణ బిల్లులు తయారు చేసి రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తాము. త్వరలోనే రెండు శిక్షణల స్టైఫండ్, రెమ్యూనరేషన్‌లను వారి వారి ఖాతాల్లో జమ అవుతాయి.

ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ

04ATP18_04ATP18.qxd 18-02-2025 PM 10:51 Page 1

ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట

చదువుతోనే మహిళలకు తగిన గౌవరం - మహిళలకు భద్రత,భరోసాపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడపల్లి ప్రభుత్వ హైస్కూల్లో పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రత్నా గారి అధ్యక్షతన మహిళలకు భద్రత ,భరోసా పై మంగళవారం ప్రభుత్వ బాలికలకు,మహిళలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.ఈ అవగాహన సదస్సు కు జిల్లా ఎస్పీ వి.రత్నా తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డిఎం హెచ్ఓ ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి ,సర్పంచ్ మంగ్లి బాయి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతకు సత్య సాయి జిల్లా పోలీసులు చేపట్టిన మంచి కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.మహిళల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని గుర్తు చేశారు.ఆడబిడ్డలకు ముఖ్య మంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకు గా అండగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మగ,అడ పిల్లలు అనే భావన కలగకుండా ఇద్దరు సమానమే అనే విధంగా పెంచాలని కోరారు. ఆడపిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు భవిష్యత్ లో చదివే తగిన ఆస్తి అని అన్నారు. జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ మహిళల భద్రత కోసం పోలీస్ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యవ్వనం దశలో ఉన్న విద్యా ర్థులు గంజాయి,మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యా ర్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి అధిరోహించాలని కోరారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తయారు కావాలని పిలుపుని చ్చారు. యువతీ యువకులు సెల్ ఫోన్ ప్రపంచంలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లా డుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ,ఆస్తి లో సమాన హక్కు కల్పిం చిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావుకి మహిళ లంతా రుణపడి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో యువతీ యు వకులు మంచి మార్గంలో పయనించి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపా రు. నేటి యుగంలో సెల్ వాడ కం వల్ల ఎక్కువ యువతీ యువకులు జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. వీటి వల్ల మనిషి జీవిత మనుగడకు ప్రమాదం వాటిల్లుతోందని తెలి పారు. సైబర్ నేరాలకు గంజా యి మత్తు, మద్యం వంటి వాటి కి యువత దూరంగా ఉండా లని సూచించారు. ప్రభుత్వ ఉపా ధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించా ల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. విద్యా ర్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజా భివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ నేటి యువతీ యువకులు మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చెడుకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తుకు చిన్న నాటి నుంచే అలవాటు చేసుకో వాలని కోరారు. చదువుకొనే విద్యార్థులు ప్రేమ వ్యవ హారాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని లక్ష్యంతో ఎన్నో ప్రయో సాలకు గురై చదివిస్తే వారి కన్న కలలను నిష్ప్రయోజనం కాకుండా నిజం చేయాలని కోరారు. అనంతరం అక్కడ ప్రదర్శించిన కలజాతర, విద్యార్థుల కళా ప్రదర్శన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే, మాజీ మంత్రిని గ్రామస్తులు సన్మానించి సత్కరించారు. అవగాహన సదస్సులో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెమెంటోలు బహుకరించి సన్మానిం చారు. అనంతరం మహిళలు,విద్యా ర్థులతో కలసి జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే ,మాజీ మంత్రి, అధికారులు, మహిళలు సహపంక్తి భోజనం చేశారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే, ఎస్పీ, మాజీమంత్రి

రాష్ట్రంలో అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తాం

మసీదుల కోసం రూ 42 కోట్లు విడుదల - అన్నా క్యాంటీన్‌లకు పూర్వ వైభవం - సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతాం - రాయలసీమకు తాగు, సాగునీరు తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు - పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పన - విలేకరుల సమావేశంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ వెల్లడి

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సమాజమే దేవాలయం పేదలే దేవుళ్ళని తెలుగుదేశం పార్టీని వ్యవస్థీకరించిన పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయసాధన కోసం తెలుగు దేశం పార్టీ పనిచేస్తుందని అతిరథ మహారతులైన నాయకు లతో కలిసి పని చేసే అదృష్టం తనకు కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్రా న్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోం దని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మండలి చైర్మన్ షరీఫ్ ను ఇబ్బంది పెట్టినా బెదరకుండా ప్రజల కోసం పాటుపడ్డారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మసీదుల కోసం రూ.42 కోట్లను విడుదల చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేస్తోం దని అందులో ఉచిత గ్యాస్ సిలిండర్, రూ.4వేల పింఛన్, వికలాంగులకు రూ.6వెలు అందిస్తోందని, వచ్చే అకాడమిక్ నుంచి తల్లికి వందనం ఇవ్వ నున్నారని, ఇతర హామీలను త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి కోసం అనేక 40కి పైగా పరిశ్రమలు త్వరలో ప్రారం భం కానున్నాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాని అన్నారు. ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ కూడా త్వరలోనే నిర్వహిస్తున్నట్లు తెలిపా రు.. రాయలసీమకు తాగు, సాగు నీరు తీసుకువచ్చి కరువు ప్రాంతాల అభివృద్ధి చేయడం కోసం కూటమి ప్రభుత్వం ప్రేత్యేక ద్రుష్టి పెట్టిందన్నారు. అమరావతిలో హజ్ భవనం ఏర్పాటుతో పాటు హజ్ యాత్రకు వెళ్లే వారికి ఒక లక్ష రూపాయలు అంది స్తోందని అన్నారు. ఏది ఏమైనా సమర్థవంతమైన చంద్రబాబు నాయక త్వంలో జనసేన పవన్ కళ్యాణ్ యువ నాయకుడు నారా లోకేష్ బాబు సాధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా వ్యూహాత్మకంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ముందు కళ్యా ణదుర్గం వచ్చిన శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్‌ను ఎమ్మెల్యే సురేంద్ర బాబు సాధనంగా ఆహ్వానించి శ్యాలువతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున కరణం రామ్మోహన్ చౌదరి మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే, మండలి చైర్మన్

మండలి చైర్మన్ షరీఫ్ ను సన్మానిం చి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మా నిస్తున్న మండలి చైర్మన్ షరీఫ్

ఎస్ఈ సంపత్ కుమార్ బదిలీ నిలుపుదల చేయండి

కొందరి ప్రయోజనాల కోసం బలి చేశారు - మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు మాజీ మంత్రి శైలజనాథ్ డిమాండ్

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో

ఏపీ ఎస్పీడీసీఎల్ అనంతపురం సూపరిండెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్ బదిలీని నిలుపుదల చేయాలని, వైసీపీ నేత మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి సంబంధించిన సం పత్ కుమార్ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు ఉండడమే కాకుండా విధి నిర్వహణలో సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు తెచు చ్చుకున్నారని పేర్కొన్నారు. ఎటువంటి ఆరోపణలు లేకపోయినప్పటికీ కొందరి ప్రయోజనాల కోసం సంపత్ కుమార్ ని బదిలీ చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండదం డలుగా ఉంటామని పదేపదే చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని ఈ బదిలీ వ్యవహారం ద్వారా స్పష్టం అవుతోందని తెలిపా రు. సంపత్ కుమార్ కిందిస్థాయి స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి ఎస్ ఈ వరకు వచ్చారన్నారు. వివిధ కారణాలవల్ల తెలంగాణకు బదిలీ చేసి సం పత్ కుమార్ జీవితంతో ఆడుకున్నారని చాలా రోజులు ఆయన ఉద్యో గానికి వెళ్లకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే కోర్టు ఆదే శాల తో తిరిగి ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన తర్వాత అతి కష్టం మీద అనంత పురానికి పోస్టింగ్ తీసుకు న్నప్పటికీ, కొందరు పెత్తనం చలాయించి సంపత్ కుమార్ ను వేధిం పులకు గురి చేసి బదిలీ చేశారని ఆరోపిం చారు. దీనిపై ఉన్నతా ధికారుల తీరును ఖండి ంచారు. దళిత సామా జిక వర్గం అన్ని చోట్ల అనచివేత గురి అవుతోందని ఈ విషయంలో రాజీ పడే యొక్క శక్తి లేదని హెచ్చరించారు. విధి నిర్వ హణలో ఎక్కడ తప్పులు చేయకపో యినప్పటికీ సంపత్ కుమార్ పై వేధిం పులతో బదిలీ చేయడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. సామాజిక చైతన్య ం ఉన్న సంపత్ కుమార్ సమైక్యాంధ్ర ఉద్యమంలో ఈ ప్రాంత ప్రయోజనాల కోసం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పనిచేశారని గుర్తు చేశారు.

సాకే శైలజనాథ్

జాతీయ రహదారి పునరుద్దరణ పనులు పరిశీలన

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

కర్ణాటక బళ్లారి జిల్లా నుండి అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండల కేంద్రం మీదుగా కర్ణాటక రాజధాని బెంగళూరుకు వెళ్లే 150ఏ జాతీయ రహదారి పనులు పునరుద్దరణను ఎన్‌హెచ్ఏ పిడి శిరీష్ గంగాధర బృందం స్థానిక తహసీల్దార్ మునివేలు, డిటి బసవకుమార్‌లతో కలిసి పరిశీలిం చారు. మంగళవారం డి.హీరేహాళ్ చేరుకున్న పిడి బృందం ముందుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాల యంలలో తహసీల్దార్, తెదేఎపా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరే షన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు, తెదేపా నాయకులు శ్రీరాములు తదితరు లతో కలిసి జాతీయ రహదారి పునరుద్దరణ పనులపై ముందుగా సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వాహనాల అండర్పాస్‌ను ఎత్తు, వెడల్పు పెంచాని గ్రామాన్ని రెండు బాగాలుగా విడదీ యకుండా పిల్లర్లతో ఫ్లై ఓవర్ నిర్మించి చిన్న వ్యాపారులతో పాటు గ్రామ ప్రజలు, ఇటుగా వెళ్లి కర్ణాటకలోని 20 గ్రాముల ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా జీవన ప్రమాణాలకు ఆటంకం కలవక ఉండా ప్రజల అభిప్రాయంకు అనుగుణంగా నిర్మాణం పులు చేపట్టా లని రాయదుర్గం ఎమ్మెల్యే చీప్‌విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణతో పాటు ఎన్‌హెచ్ఏ కార్యదర్శి, బెంగళూరు విభాగం ప్రాధికార సంస్థ అధికారికి వినతిపత్రాలు ఇచ్చి విజ్ఞప్తి చేసిన విషయం విధితమే. ప్రజాబిఎయాన్ని గాలికొదిలేసిన ఎన్‌హెచ్ ఏ అది కారులు క్షేత్రస్థాయిలో రోడ్డు పునరుద్దరణ నిర్మాణ పనులు పరిశీలించి రోడ్డు నిర్మాణంకు స్వాధీనం చేసుకున్న భూములు, ఇళ్లు, వ్యాపారుల దుకాణాల యజమానులకు ఎంత మందికి ఎంత మేర పరిహారం చెల్లించాల్సి ఉందని తహసీల్దార్‌ను విచారించారు. బాధితుల నుండి అడ్డంకులు లేకపోతే తక్షణం జాతీయ రహదారి పునరు ద్దరణ పనులఉ చేపట్టేందుకు సిద్దంగా ఉన్నామనని ఎన్‌హెచ్ఏ పిడి అధికా రులతో చర్చించి ఎప్పటిలోగా మిగిలిన బాధితులకు పరిహారం చెలి ల్లస్తారని తహసీల్దారు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరే షన్ డైరెక్టర్ గ్రామ ప్రజలతో కలిసి ఎన్‌హెచ్ఏ పిడికి వినతిపత్రం అందజేసి కేంద్ర ప్రభుత్వం జనవరి 30న విడుదల చేసిన జీఓ నెంబర్ను వినతి పత్రంలో పొందపరుస్తు గ్రామాన్ని రెండు బాగాలుగా విభజించవద్దనని కేంద్ర ప్రభు త్వం జీఓలో జారీచేసిన సారాంశాన్ని ఎన్ని అధికారులకు వివరించారు. జాతీయ పునరుద్దరణ పనులను ప్రజల అభీష్టం మేరకు నిర్మిస్తారా అని విలేఖరులు పిడిని విచారించగా కోర్టులో ఈ విషయమే విచారణ జరుగుతో ందని కోర్టు తీర్పు విలువడేదాకా ఏమి చెప్పలేమని ఆయన బదులిచ్చారు.

రెవెన్యూ కార్యాలయంలో సమావేశం లో చర్చిస్తున్న ఎన్‌హెచ్ఏ అధికారులు

రెవెన్యూ అధికారులతో జాతీయ రహ దారిని పరిశీలిస్తున్న ఎన్‌హెచ్ఏ బృందం.

బాలుడికి వినికిడి యంత్రం పంపిణీ - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం పెనకచర్ల గ్రామానికి చెందిన బాలుడ పవన్‌కు 2017 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం వినికిడి యంత్రం మంజూరు చేశారు. గత ప్రభుత్వంలో వినికిడి యంత్రం మరమ్మ త్తులకు గురై పని చేయలేదు, ఎంత మంది ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదని మిన్నకుండి పోయిన పవన్, కూటమి ప్రభుత్వం మంచి చేస్తుందన్న నమ్మకంతో ఎమ్మెల్యే బండా రు శ్రావణిశ్రీకి వినికిడి యంత్రం సమస్యను తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సీఎంఆర్ఎఫ్ కింద ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడుకి లేఖ రాయడంతో రాష్ట్ర ప్రభు త్వం స్పందించి విజ యవాడలోని మణిపాల్ ఆసుపత్రి నుంచి బాలుడు పవన్‌కు వినికిడి యంత్రం మం జూ రు చేసింది. సకా లంలో స్పందించి తనకు వినికిడి యంత్రం అందించిన ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీకి పవన్, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బాలుడికి వినికిడి యంత్రం పంపిణీ - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

దళితులపై దాడులకు పాల్పడుతున్న వైసిపి నేతలు

- దళితులను హింసించిన వారిపై జగన్ ప్రేమ - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

దళితులపై దాడులకు వైఎస్ఆర్‌సిపి నేతలు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విమర్శించారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ దళితులను హింసించిన వారిపై వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రేమ చూపిస్తున్నారన్నారు. దళితులపై దాడి చేసి, అవమానించిన వారిని ప్రత్యేకంగా జైలుకు వెళ్లి పరామర్శించి జగన్‌రెడ్డి నిరంకుశత్వానికి నిదర్శన మన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబును జగన్ ఒక సభలో తన పక్కనకే కూర్చో బెట్టుకోవ డం సిగ్గు చేటన్నారు. అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన వల్లబి.నేని వంశీని జైలుకు వెళ్లి కలవడం అంటే దళితులపై అరాచకాలను ప్రోత్సహిం చడం కాదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వల్లభనే ని వంశీకి నేనున్నాను.. మీకోసం వస్తున్నానని సానుభూతి తెలపడానికి జైలుకెళ్లిన జగన్‌రెడ్డికి జైలులో ఉన్న దొంగల ముఠాయి ఎలాంటి తేడా లేద న్నారు. ముద్దాయిలపై జగన్ చూపుతున్న ప్రేమ, ఆప్యాయతల వెనుక ఉన్న ఆంతర్యమేమిటో, పైగా జగన్ వంశీ నిజా యితీ పరుడు, పాపం పుణ్యం తెలియని వాడ ని వెనకేసుకురావడం దుర్మార్గం అన్నారు. వల్ల భ నేని వంశీ అరాచకా లకు కొమ్ముకాస్తున్న జగ న్‌కు ఈ నేరాలకు సంబంధం ఉన్నట్లు కాదా అని ప్రశ్నించారు. జగన్ ఐదేళ్ల పాలనలో అనేక మంది దళితులను దారు ణంగా హతమార్చారు. దీనిని బట్టి చూస్తే దళి తులపై జగన్‌కు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతోందన్నారు. 2014, 2019తో పోల్చితే వైసిపి హయాం లో దళితులపై 10 రెట్లు దాడులు పెరిగా యి. ఇటువంటి జగ న్‌రెడ్డికి దళితుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. దళితులంటే జగన్‌రెడ్డికి ప్రేమే లేదు. ఎన్నికల సమయంలో మాత్రమే దళితు ల యోగ క్షేమాలు గుర్తుకు వస్తాయి అని ఆమె తీవ్రంగా విమర్శించారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఘనంగా కొల్హాపురి మహాలక్ష్మి జారత వేడుకలు - జారత వేడుకల్లో ఎమ్మెల్యే

అగళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కొల్హాపురి మహాలక్ష్మి జారత వేడుకలు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మహాలక్ష్మి అమ్మవారిని రొళ్ల మండలం రత్నగిరి నుంచి మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో శాస్త్రోక్తంగా గ్రామానికి తీసుకొచ్చి పంది రిని చూడ ముచ్చటగా అలంకరించి కూ ర్చో బెట్టారు. దేవిని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలం కరించారు. మహిళలు దేవికి దీపాలను పెట్టి వేడుకలను నిర్వ హిం చారు. దేవత చుట్టూ 3 ప్రదక్షిణలు వేసిన అనంతరం మహా మంగళహారతితో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. జాతరకు హాజరైన భక్తులకు విందుభోజనాన్ని వడ్డించారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు జాత రకు హాజరై బిజెపి సీనియర్ నాయకులు, మాజీ అసెంబ్లీ కన్వీ నర్ వీర చిక్కప్ప, ఇంటికి వెళ్లి భోజనాన్ని ఆరగించారు. అలాగే టిడిపి నాయకు లు ఫైనాన్స్ నారాయణప్ప, ప్రధాన కార్యదర్శి జయప్ప ఇంటికి వెళ్లి విందు భోజనాన్ని ఆరగించారు. బీజెపి నాయకులు వీర చిక్కప్పతో పార్టీ విషయా లను కొద్ది సేపు ఏకాంతంగా మాట్లాడు కున్నారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్ చార్జ్ శివకుమార్, ఫైనాన్స్ నారాయణప్ప, జయప్ప, మాజీ ఎంపిపి బసవ రాజు, లాయర్ గోవిందప్ప, కన్వీనర్ దా సిరెడ్డి, రవికుమార్ తదితరులు ఉన్నారు.

మహాలక్ష్మిని అలంకరించిన దృశ్యం

జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

కష్టపడిన వారికి పార్టీలో ప్రాధాన్యత - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రాధాన్యత వుంటుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. స్థానిక కోర్టులో న్యాయవాది హేమాద్రి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం పరిటాల రవి కల్యాణమండపంలో ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ హేమాద్రి ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డారని గుర్తు చేశారు. చాలా మంది పోటీపడినా ఆయన కష్టం గుర్తించి ఆయనకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిం దన్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు కష్టపడిన వారిని గుర్తించలేదన్నారు. పేదల కోసం పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకరావాలని ఎమ్మెల్యే సూచించారు. సూపర్ సిక్స్ పథకాలను తప్పకుం డా అమలు చేస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాబట్టి ప్రజలు ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోలేదన్నారు. తమ ప్రభుత్వం గ్రామాలకు పెద్దపీట వేస్తూ మౌళిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజ ల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడు తూ రాష్ట్రానికి అనేక పెట్టుబ డులు తెస్తున్నారని కొనియా డా రు. ఎన్నికల ముందు తాను పార్టీ మారే విషయంలో తీసుకు న్న నిర్ణయం సరైందేనని సమర్థించుకున్నారు. ఇప్పుడు తన నిర్ణయాన్ని అనేక మంది అభిన ందిస్తున్నారని గుర్తు చేశా రు. అనంతరం హే మాద్రి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఆయన సోద రులను శాలువాలు, పూ లమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయ ణస్వామి, నాయకులు గు మ్మనూరు నారాయణ పట్ట ణ అధ్యక్షులు బండారు ఆనంద్, జెడ్‌పి టిసి కదిరప్ప, తలారి మస్తానప్ప, కౌన్సిలర్ ఉడుదాల ప్రభాకర్, నాయకులు గుమ్మనూరు వెంకటేష్, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ : కార్యక్రమం అనంతరం నియోజకవర్గం వ్యాప్తంగా 18 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 30.54 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

జిల్లా ఎస్పీని కలిసిన రిటైర్డ్ పోలీస్ అధికారులు

అనంతపురం, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త బ్యూరో)

జిల్లా ఎస్పీ జగదీష్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేసిన రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు .జిల్లా ఎస్పీ శ్రీ పి జగదీష్ ను మంగళవారం ప్రత్యేకంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు మహబూబ్ సాహెబ్ (భాష) ఆధ్వర్యంలో జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు కలిశారు. 1961 నుండి 1975 వం కు రిక్రూట్ కాబడిన పోలీస్ సిబ్బంది యొక్క ప్రొబేషన్ కాలానికి సంబం ధించిన యాన్యువల్ ఇంక్రిమెంట్, వెయిటేజ్ ఇంక్రిమెంట్ సమస్యలకు పరి ష్కారం చూపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా జిల్లా లో రిటైర్డ్ పోలీస్ అధికారులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ గారికి విన్నవించారు. ఇందు కు జిల్లా ఎస్పీ గారు సాను కూలంగా స్పందిస్తూ పరిశీ లించి పరిష్కారం చూ పుతా మని తెలిపారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా రిటైర్డ్ పోలీసు అధికా రుల సంఘం నాయకులు నూర్ మ హమ్మద్, భీమప్ప, ఆంజన ేయులు, తదితరులు పాల్గొన్నారు

జిల్లా ఎస్పీని కలిసిన రిటైర్డ్ పోలీస్ అధికారులు

దళితులపై దాడులకు పాల్పడుతున్న వైసిపి నేతలు

- దళితులను హింసించిన వారిపై జగన్ ప్రేమ - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

దళితులపై దాడులకు వైఎస్ఆర్‌సిపి నేతలు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విమర్శించారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ దళితులను హింసించిన వారిపై వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రేమ చూపిస్తున్నారన్నారు. దళితులపై దాడి చేసి, అవమానించిన వారిని ప్రత్యేకంగా జైలుకు వెళ్లి పరామర్శించి జగన్‌రెడ్డి నిరంకుశత్వానికి నిదర్శన మన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబును జగన్ ఒక సభలో తన పక్కనకే కూర్చో బెట్టుకోవ డం సిగ్గు చేటన్నారు. అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన వల్లబి.నేని వంశీని జైలుకు వెళ్లి కలవడం అంటే దళితులపై అరాచకాలను ప్రోత్సహిం చడం కాదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వల్లభనే ని వంశీకి నేనున్నాను.. మీకోసం వస్తున్నానని సానుభూతి తెలపడానికి జైలుకెళ్లిన జగన్‌రెడ్డికి జైలులో ఉన్న దొంగల ముఠాయి ఎలాంటి తేడా లేద న్నారు. ముద్దాయిలపై జగన్ చూపుతున్న ప్రేమ, ఆప్యాయతల వెనుక ఉన్న ఆంతర్యమేమిటో, పైగా జగన్ వంశీ నిజా యితీ పరుడు, పాపం పుణ్యం తెలియని వాడ ని వెనకేసుకురావడం దుర్మార్గం అన్నారు. వల్ల భ నేని వంశీ అరాచకా లకు కొమ్ముకాస్తున్న జగ న్‌కు ఈ నేరాలకు సంబంధం ఉన్నట్లు కా